## మంత్రి పొన్నంకు ఆహ్వాన పత్రిక అందజేత


పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

**వర్గల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** వర్గల్‌లోని శ్రీవిద్యా సరస్వతి క్షేత్రంలో ఈనెల 3వ తేదీనుండి ప్రారంభంకానున్న శరన్నవరాత్రి మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో శరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ చేయడం జరుగుతుందన్నారు. ఈ మహోత్సవాలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి రఘునందన్‌రావు, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు సునీతరెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్-2023 అమలు చేయడం జరుగుతుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 9 వరకు జరగనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం ప్రభుత్వ హైస్కూల్ పారుపల్లి వీధి పదో తరగతి, ప్రభుత్వ హైస్కూల్ మెదక్‌లో ఇంటర్మీడియట్‌కు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలవద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందుగానే చేరుకోవాలన్నారు.


ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## సమన్వయంతో అధికారులు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట మున్సిపాలిటీలోని రంగదాంపల్లి పరిధిలో గల మారుతీనగర్ వెంచర్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొబైల్ ఫోన్‌లో ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా అప్లోడ్ ప్రక్రియను మారుతీనగర్ వెంచర్‌లో గల 175 స్క్వేర్‌యార్డు విస్తీర్ణంగల ఒకప్లాట్ అక్కడి లోకేషన్‌తో అప్లోడ్ చేసే విధానాన్ని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సుమారు 10 వెంచర్లలో దాదాపు 32000 ప్లాట్స్ అప్లికేసన్లు ఉన్నాయని సిబ్బంది కొరతతో ఆలస్యం అవుతుందన్నారు. మ్యాన్ పవర్ పెంచివారికి ఎల్ఆర్ఎస్ ట్రెనింగ్ ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయడానికి సహకారం అందిస్తానని తెలిపారు. ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు ఎల్ఆర్ఎస్‌ను యాప్‌లోచేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సుడా డిటిసిపిఓ వందనం, మున్సిపల్ టిపిఓలు నస్రీన్‌బాను, దేవరాజ, ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## గురువన్నపేట ఘటనపై స్పందించిన హర్యాన గవర్నర్ దత్తాత్రేయ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సిద్దిపేట జిల్లా కొమురవెల్ల మండల పరిధిలోని గురువన్నపేటలో గత శుక్రవారం 5వ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ స్పందించారు. సీపీ డా॥అనురాధతో ఫోన్‌లో మాట్లాడి నిందితుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత బాలికకు పునరావాస ఏర్పాట్లు చేయాలని.. బాలికకు కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఘటనపై పారదర్శంకగా విచారణ జరిపి నిందితుడు శెరీపుద్దీన్‌ను కఠినంగా శిక్షించాలని ఆయర ఆదేశించారు. సీపీ డా॥అనురాధ మాట్లాడతూ బాలిక ఉన్నత చదువుల కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు అడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కోరారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అమావాస్య నుంచి 9 రోజుల పాటు అడపడుచులు అందరూ కలిసి ఆడే గొప్ప పండగ బతుకమ్మ పండగ అన్నారు. దేశంలోనే పూలను పూజించి,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండగ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించిందన్నారు. కెసిఆర్ హయాంలో ప్రతి యేటా బతుకమ్మ కానుకగా అడపడుచులకు చీరల పంపిణీ చేసిందని గుర్తు చేశారు. పండుగను ప్రజలందరు వేడుకగా ఆనందోత్సాహంతో జరుపుకోవాలన్నారు.

## మైత్రివనంలో బతుకమ్మ సంబురాలు


బతుకమ్మను తీసుకొస్తున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు మైత్రివనం సమీపంలోగల క్రాంతి పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు అంబరానంటేలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పూలతో అందమైన బతుకమ్మలను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మహిళలను గౌరవిస్తూ ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. పాఠశాల చైర్మన్ అర్పితారెడ్డి బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రజలు జరుపుకునే విధానాన్ని కన్నులకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భగవాన్ రెడ్డి, మహేందర్‌వర్మ, ప్రిన్సిపల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్డులో గుంత.. పట్టించుకోని అధికారులు...

**మెదక్ రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మక్తా భూపతిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గరలోనే మల్లాగౌడ్ కిరాణా దుకాణం ముందు ప్రధాన రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. దీంతో అటువైపు వెళ్లే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. నడి రోడ్డులో గుంత ఏర్పడి నీళ్ల నిలవడంతో వాహనదారులకు, కాలి నడకన వెళ్లే వారికి సైతం ఇబ్బందిగా మారింది. చిన్నారులు ఆడుకుంటూ వెళ్లి గుంతలో పడిపోయి దెబ్బలు తగిలించుకున్న సంఘటనలు ఉన్నాయి. గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంటనే స్పందించి గుంతను పూడ్చివేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


నడి రోడ్డులో ఏర్పడిన గుంత

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

- పటిష్ట పర్యవేక్షణకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా 387 కొనుగోలు కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖరీఫ్ సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వివోలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, సీఈవోలు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధితశాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్యాక్స్, ఐకేపీ, మార్కెటింగ్ శాఖల ద్వారా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఐకేపీ ద్వారా 101 కేంద్రాలు, ప్యాక్స్ ద్వారా 267, డీఎం సివిల్ సప్లై ద్వారా 7, ఎఫ్‌పీవో ద్వారా 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సన్న రకం వరి 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు, 57,432 హెక్టార్లలో దొడ్డు రకం వరి సాగు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకే వచ్చేఅవకాశం ఉందని చెప్పారు. అక్టోబర్ మూడో వారం నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. 1 లక్ష గన్నీ బ్యాగ్స్ అవసరం ఉంటాయని వివరించచారు. 109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్‌లీస్ట్‌లో పెట్టడం జరిగిందని, జిల్లాలో 43 మిల్లులకు మాత్రమే 1 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జల్లాలకు 2 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు. రవాణా సంబంధించిన విషయం లో సరిపడ వాహనాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్ధతుధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం తూకంలో పాదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోలు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని, తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 శాతం ఉండేలా చూసుకొని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు ధాన్యం కొనుగోళ్లను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించిందని వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డీఎం సివిల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్‌రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డీసీవో కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం

**ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**


బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ విఫలమైందని రాష్ట్ర ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వల్లపు రాజు, గొడుగు అంజయ్యలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ నుండి రూ.2 లక్షల చొప్పున మంజూరైన ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులు సత్తమ్మ, పద్మలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యకర్తలకు అండగాఉండేలా ప్రమాద బీమాను అమలు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 362 మందికి రూ. 2 లక్షల చొప్పున రూ.7.24 కోట్ల బీమా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయలేదని ఆరోపించారు. అలాగే రైతులకు రైతు భరోసా, రైతుబంధు సైతం ఇవ్వలేదన్నారు. హైడ్రాపేరుతో హైదరాబాద్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ బాలరాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెర నరేష్, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, కనకయ్య, భాస్కర్, మంత్రం నర్సింలు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ముసుగు తగలబెట్టిన వ్యక్తి అరెస్టు

**అక్కన్నపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**
అక్కన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలోని చౌటపల్లి గ్రామంలోని బురుజు చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ముసుగు కప్పినారు. ఆదివారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ముసుగును కాలబెట్టినట్లు బిఆర్ఎస్ నాయకులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ఎస్ఐ విజయభాస్కర్ పరిశోధన ప్రారంభించారు. కేసు పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ఉపయోగించి తెలంగాణ తల్లి విగ్రహం ముసుగును కాలబెట్టిన నిందితుడు కామాద్రి రాంబాబు(34)ను అరెస్టు చేసినట్లు హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## రింగ్ రోడ్డును పరిశీలించిన బిజెపి నాయకులు

**గజ్వేల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చుట్టూ నిర్మించిన ఔటర్‌రింగ్ రోడ్డును గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవుల పల్లి మనోహర్‌యాదవ్, పంజాల అశోక్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రింగ్‌రోడ్డు పరిస్థితి ఏనుగు ఎల్లి తోక చిక్కిన మాదిరిగా తయారైందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పదేళ్ల అవకాశం ఇచ్చినా గజ్వేల్ అభివృద్ధి పనులు అసంపూర్తిగా వదిలేసిందన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్‌తో మాట్లాడే ధైర్యం లేక అభివృద్ధి ఆగిపోయింద న్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అలాగే ఉందని, పదవుల పైరవీలకు తప్ప ఆగిన అభివృద్ధి పనులపై దృష్టి లేదన్నారు. ప్రతాప్‌రెడ్డి, నర్సారెడ్డిలు గజ్వేల్ ప్రజల విశ్వాసం కోల్పోయారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# ముంపు గ్రామాల ప్రజల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళతా

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**


ముంపు గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

**గజ్వేల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):**
మాజీ మంత్రి హరీష్‌రావు మహా నటుడు అని, ఆయనకు నేను స్వతాహ ఈ బిరుదు ఇస్తున్నానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణ శివారులో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి ముంపు గ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ముంపు గ్రామాల ప్రజల సమస్యలను వివరించి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పేరిట 1400 మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఘనత కెసిఆర్ కుటుంబానికి దక్కిందన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ప్రాణ త్యాగానికైనా సిద్ధమని, మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌తో సహా ముగ్గురం కలిసి చస్దామని, మీకు దమ్ముంటే తేదీని ప్రకటిస్తే ఎవరికి తెలియకుండా పెట్రోల్ పోసుకొని అంటించుకొని చస్దామని, ఎందుకింత దొంగ నాటకాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. మూసీనది బాధితులకు తనవంతు సహాయంగా మైనంపల్లి ట్రస్టు నుండి రూ.10 కోట్లు విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కెటిఆర్, హరీష్ రావులు ఇందుకు సిద్ధం కావాలని అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వంకోల్పోయిన నిర్వాసితులను ఆదుకోని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు హైద్రాబాద్‌లో రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు రావద్దనే లక్ష్యంతో తాము ఓపికతో ఉంటున్నట్లు స్పష్టం చేశారు. నిర్వాసిత గ్రామాలకు అండగా నిలుస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు సిఎం రేవంత్‌రెడ్డిపై వ్యతిరేకంగా కొన్ని సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కొండా సురేఖను కంటతడి పెట్టించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో డ్రామాలు మానుకోవాలని వారికి హితవు పలుకుతుండగా, రెచ్చగొట్టి అమాయకుల ప్రాణాలు బలి తీసుకోవద్దని, అలా ఎవరు ప్రాణం తీసుకున్నా కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావుల బాధ్యతే అన్నారు. హైదరాబాద్‌లో చేపడుతున్న హైడ్రాకు బిజెపి మద్దతు పలుకుతుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండే ఉంటాయని, బిఆర్ఎస్ పార్టీకి పుట్ట గతులుండవని హెచ్చరించారు. అనంతరం మాజీ మంత్రి హరీష్‌రావు దత్తత తీసుకున్న గ్రామం కొల్లూరులో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్ష అభ్యర్థి ఆంక్షరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపిపి మోహన్, సందీప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తమ్మలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ఆయకట్టు రైతులపై ఎమ్మెల్యే కక్షసాధింపు

**-మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి**

**సిర్గాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నల్లవాగు ప్రాజెక్టు రైతుల పట్ల ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కక్షసాధింపు దోరణితో వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం నల్లవాగు ప్రాజెక్టును మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మించి 57 సంవత్సరాలు అయిందని, గత ప్రభుత్వాలు రెండు పంటలకు నీరు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న తరుణంలోనే ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించినట్లు గుర్తు చేశారు. ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రాజెక్టు కుడి కాలువ గుండా నీరు విడుదల చేయకుండా సిర్గాపూర్, కల్హేర్ మండలాల రైతుల పంటలను ఎండబెడుతూ ఎడమ కాలువకు నీరు విడుదల చేసి కామారెడ్డి జిల్లా పట్లం మండల రైతులకు పంటల సాగుకు నీరు వదలటం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులో నీటి మట్టం నిండుగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే చేతకాని తనంతో ఆయకట్టు రైతులు ఆగమైపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రైట్ కెనాల్ ఆయకట్టు గల గ్రామాలు సుత్తానాబాద్, గోసాయిపల్లి, బీబీపేట్, మార్డి, ఖానాపూర్(కె), కృష్ణాపూర్, కల్హేర్ గ్రామాలలోని పొలాలకు సాగు నీరు అవసరం ఉన్నా నీటిని విడుదల చేయాలని గతంలోనూ ఆయకట్టు రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక మారు కూడా ప్రాజెక్టు చివరి ఆయ కట్ట వరకు సాగు నీరు విడుదల చేసిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, కల్హేర్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంసింగ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులు

**జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి పోటీలలో మండల పరిధిలోని అల్గోల్ తెలంగాణ మైనారిటీ బాలుర విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాములు పేర్కొన్నారు. ఖో-ఖో అండర్ 14 విభాగంలో రాహుల్, ఖో-ఖో అండర్ 17 విభాగంలో మల్లేశం, ఫుట్‌బాల్ అండర్ 17 విభాగంలో అర్మాన్, వాలీబాల్ అండర్ 17 విభాగంలో అఖిల్, మునీర్, హ్యాండ్‌బాల్ అండర్ 17 విభాగంలో సాహిద్‌లు ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాములు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్‌గౌడ్‌ను, పిఈటి యం అనిల్‌లను ప్రిన్సిపల్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సైతం తమ ప్రతిభను కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ అకాడమీ కో-ఆర్డినేటర్ రాజలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ సమియోద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి బాలమణి**


మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి బాలమణి

**రామాయంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త :** రామాయంపేట ఏరియాలో ఉన్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 4 వేల ఇవ్వాలని, రైతులందరికి వెంటనే రుణమాఫీ చేయాలని రామాయంపేట ఏరియా కార్యదర్శి బి. బాలమణి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆమెమాట్లాడుతూ పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఈ ప్రాంతంలో అనేకమంది మహిళలు బీడీలు చేస్తూ, ఇండ్ల కిరాయిలు కడుతూ వారి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్లు కూడా గ్రామాల్లో కావచ్చు, పట్టణాల్లో కావచ్చు సరిగా లేని ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయించాలన్నారు. రైతుల రుణమాఫీ కూడా చాలా మందికి అయితలేదని, బ్యాంకుకు పోతే ఎమ్మార్వో ఆఫీస్ అంటారు. ఎమ్మార్వో ఆఫీస్‌కు పోతే బ్యాంకు అంటున్నారని ఆమె వివరించారు. ఈ విషయాన్ని వెంటనే క్లియర్ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సమావేశంలో ఏరియా కమిటీ కార్యవర్గ సభ్యులు నీలం బాబు, కవిత పాల్గొన్నారు.

## అహంకారంతో మాట్లాడుతున్న మైనంపల్లి

**-గజ్వేల్ ఎంఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** అహంకారంతో అడ్డగోలుగా ఇష్టంవచ్చినట్లు మైనంపల్లి మాట్లాడితే సహిం చేదిలేదని గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కెటిఆర్, హరీష్‌రావులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తుంటే మైనంపల్లి హన్మంతరావు అహంకారంతో మాట్లాడడం సరైందికాదన్నారు. మైనంపల్లి మీడియాలో ప్రాతినిధ్యం కోసమే నోటికి ఏది వస్తే అది మాట్లాడి చిల్లరగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలమీద ప్రేమ ఉంటే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అభివృద్ధిపై దృష్టిపెట్టాలని, ప్రతిపక్ష నాయకులపై ఉద్దేశపూర్వకంగా అవాకులు, చవాకులు పేల్చినంత మాత్రాన ప్రజలు హర్షిం చరని గుర్తుచేశారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ పార్టీలు మార్చి పదవులు అనుభవిస్తూ పార్టీ అధినాయకుల వద్ద మెప్పు కోసం మీరు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పెద్ద నాయకుల మీద మాట్లాడితే పెద్ద నాయకులవుతారని అనుకోవడం భ్రమ అన్నారు. తెలంగాణ ప్రజలు ఎవరి చరిత్ర ఏమిటో గమనిస్తున్నారని, అనవసరంగా నోరు పారేసుకుంటే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో లక్షలాది ఎకరాల బీడు భూములకు నీళ్లు ఇచ్చారని, దాని ఫలితాలు ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. ప్రజా అవసరాల నిమిత్తమే భూసేకరణ చేపట్టిందని, నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకునే ప్రయత్నం చేసిందన్నారు. తెలంగాణ ప్రజానీకం అంతా ఏమిచ్చినా నిర్వాసితుల త్యాగానికి వెలకట్టలేమన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా స్వయంపాలన, బతుకమ్మ ఉత్సవాలు

**ములుగు, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** ములుగు మండలం ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపాలన, బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎన్.కవితాదేవి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. ఆర్‌జెడిగా పి.శ్రీశైలం, డీఈఓగా వినయ్, హెచ్ఎంగా శివాని, ఎంఈఓగా బి.అఖిల, ఉపాధ్యాయులుగా నాగరాణి, తులసి, అక్షిత, మేఘన, హరిప్రియ, వైష్ణవి,నందిని, పూజ, సాహితి, రమ్య, శివకేశవ్, భానుప్రసాద్, చరన్, నందు, కార్తిక్, సందీప్, అభిలాష్‌లు వ్యవహరించగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు బతుకమ్మ ఉత్సవాలను ఆటపాటలు, కోలాటం ఆడుతూ ఘనంగా నిర్వహించారు.



బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కోహెడ, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు చూపరులను ఎంతగానో అకట్టుకున్నారు. కోలాటం నృత్యాలుచేస్తూ చూపరులను అకట్టుకున్నారు. సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అంజయ్య, ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ను కలిసిన శివప్ప



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన శివప్ప తదితరులు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం హైదారాబాద్‌లో సిద్దిపేటకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరకుల్ల శివప్ప జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్‌తో కలిసి కలిశారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సిద్దిపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై ఆరా తీసినట్లు శివప్ప తెలిపారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్



ఎంఈవోను సన్మానిస్తున్న జింకల పర్వతాలు

**చేర్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పట్టణంలో ఎలాంటి అనుమతులు, కనీస సౌకర్యాలు లేకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ తెలిపారు. నూతనంగా వచ్చిన ఎంఈవో రచ్చ కిష్టయ్యను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకున్నా ఫీజులు మాత్రం అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎంఈవో స్పందిస్తూ ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అలాంటి పాఠశాలలపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారన్నారు. పర్వతాలుతో గర్నెపల్లి చంద్రం,రాజబాబు తదితరులు ఉన్నారు.

## ఆన్‌లైన్ గేమ్స్, మత్తుపదార్థాలపై అవగాహన



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ దామోదర్

**మర్కుక్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామాన్ని మంగళవారం మర్కుక్ ఎస్ఐ దామోదర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎలాంటి దొంగతనాలు జరగవని, అందరి సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినా, వినియోగించినా సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళతా

### కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి(తొగుట) :** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి మంగళవారం ఆయన డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పూజల హరికృష్ణలతో కలిసి తుక్కాపూర్ గ్రామ ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మల్లన్నసాగర్ భూ నిర్వాసితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాలు చేయడానికి రాలేదని భూ నిర్వాసితుల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చానని..భూ నిర్వాసితుల సమస్యలను స్వయంగా చూశానని తెలిపారు. గత బిఆర్ఎస్ సర్కారు హయంలో కెసిఆర్, హరీష్‌రావులు ప్రాజెక్టుల పేరిట రైతుల నుంచి భూములు లాక్కొని తీరని అన్యాయం చేశారని తెలిపారు. భూ నిర్వాసితుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే సిఎం రేవంత్‌రెడ్డిని ఇక్కడికి తీసుకవచ్చి సమస్యలను వివరించి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎలక్షన్‌రెడ్డి, అక్కం స్వామి, గాంధారి నరేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చెరుకు విజయ్‌రెడ్డి, బి.స్వామి, ఉప్పలయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు



మాణిక్‌ప్రభు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



మునిపల్లిలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థినులు



బోరంచ జడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆయా పాఠశాలల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల, అరుణ హైస్కూల్, మండల పరిధిలోని ధనసిరి ఉన్నత పాఠశాలల్లో పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో రంగు రంగు పూలతో అందంగా పేర్చుకున్న బతుకమ్మలతో ఆడుదూ పాడుతూ పండగను ముందస్తుగా చేసుకున్నారు. మాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మారెల్లి వెంకటయ్య, ఉపాధ్యాయులు స్వరూప, సోనీ, సంగీత, మాణిక్యమ్మ, సువర్ణ, కల్పన, రాజేశ్వరి, అనిత, సునీత, శ్రీదేవి, రజిని, సంగీత, కల్పన, నాగలక్ష్మి, అరుణ హైస్కూల్ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుద్కే చంద్రకాంత్, ప్రిన్సిపాల్ గొడ్కె అంకుష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బోరంచ జడ్పీహెచ్‌ఎస్‌లో...**

**మనూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను పాఠశాలలో విద్యార్థినులు ఆడుతూ పాడుతూ బతుకమ్మ సంబరాలు పసందుగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, మహేష్‌కుమార్, నర్సప్ప, విజయకుమార్, సాయిబాబా, రవికుమార్, ఎ నర్సింలు, వై నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మునిపల్లి మండలంలో...**

**మునిపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసుకుని పాఠశాలల ఆవరణలో విద్యార్థినులు ఆడుతూ పాడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పెద్దచెల్మెడ పాఠశాలలో జరుపుకున్న వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు అజయ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు సోమలింగం, దుర్గయ్య, వీరేశం, కిష్టయ్య, సూరజ్, కృష్ణకుమారి, అమ్రమ్మ, రేణుక, అనిత, మమత, విద్యార్థులు, పోషకులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్, ఉపాధ్యాయులు జ్యోతి, అనురాధ, కవిత, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలతో అందంగా పేర్చుకున్న బతుకమ్మలను పాఠశాలలో ఒక చోట చేర్చుకుని బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఝరాసంగంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాఠశాల కరస్పాండెంట్ బబి నాగన్న, ప్రధానోపాధ్యాయురలు బి.శ్వేత, ఉపాధ్యాయులు సాయికుమార్, మల్లయ్య, శ్రావణి, నాగజ్యోతి, విద్యారాణి, లక్ష్మి, రోజా, స్రవంతి, ఈశ్వరమ్మ, విద్యార్థులు, పాల్గొన్నారు.

**వెల్దుర్తి పాఠశాలలో...**

**వెల్దుర్తి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు, భాష్యం విదాలయంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మను ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ ఆడారు. సంస్కృతి సంప్రదాయాల విద్యార్థులకు తెలియజేసే విధంగా ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయురాళ్లు తెలిపారు. భాష్యం పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపక్, నరేష్ కుమారి, సామ్యరెడ్డి, ఉపాధ్యాయురాళ్లు జ్ఞానేశ్వరి, వసంతి, లత, స్వాతి, మానస, సుమతి, నాగలక్ష్మి, శేహేష్, శబానా, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. =

**రంగంపేట నవజీవన్ పాఠశాలలో...**

**కొల్చారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండలపరిధిలోని రంగంపేట గ్రామంలోని నవజీవన్ పాఠశాలలో మంగళవారం ముందుస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూవ్వులతో బతుకమ్మను, గౌరమ్మను తయారు చేసి బతుకమ్మ ఆడారు. విద్యార్థులు కోలాటలతో అలరించారు.

**అరచేతిలో బతుకమ్మ చేసిన ఉపాధ్యాయురాలు...**

**మునిపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగోపులారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న పంతులమ్మ అనురాధ అర చేతిలో బతుకమ్మను తయరు చేసి పాఠశాలలో ప్రదర్శించింది. అరచేతిలో బతుకమ్మను చేసిన ఉపాధ్యాయురాలు అనురాధను ప్రత్యేకంగా అభినందించారు.



ఝరాసంగం విజ్ఞాన జ్యోతి పాఠశాలలో బతుకమ్మ వేడుకల దృశ్యం



వెల్దుర్తిలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు

# అత్యాచార నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

**చేర్యాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామం కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షుడే గొరిగే నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల క్రితం గురువన్నపేటలో జరిగిన ఘటనకు నిరసనగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో గంటపాటు పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేయడంతో ధర్నా విరమించుకున్నారు. అనంతరం గొరిగే నరసింహ మాట్లాడుతూ ఈ కేసును నీరుగార్చకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపట్టి గతంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, వరంగల్‌లో జరిగిన యాసిడ్ దాడి నిందితులకు ఏ విధంగా శిక్షించారో అదేవిధంగా ఈ నిందితుడిని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అందె బీరయ్య,జయ మల్లేశం, మీస పార్వతి సత్యనారాయణ, ఒరుగంటి శంకర్, రాజ్‌కుమార్, అందె నాని, అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్,కామల్ల అనిల్, ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్నసత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, మ్యాక యాదగిరి, కాలి దుర్గప్రసాద్ ఉన్నారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న కురుమ సంఘం నాయకులు



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

## ఎబివిపి రామాయంపేట నగర కార్యదర్శిగా భాను

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రామాయంపేట నగర కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈరోజు జరిగిన రామాయంపేట శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి లక్ష్మణ్, మెదక్, సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి జాతీయ పునర్నిర్మాణం జాతీయ భావాలను నింపుతున్న విద్యార్థి పరిషత్ గురించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ నూతన నగర కార్యవర్గానినన ప్రకటించారు. నూతన నగర కార్యదర్శిగా భాను, నగర సంయుక్త కార్యదర్శులుగా మన దీక్షిత్, వంశీ, హరి, పూజ, మహిళా కన్వీనర్‌గా నికిత, ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా అర్జున్, సోషల్ మీడియా కన్వీనర్‌గా నవీన్, కళామంచ్ కన్వీనర్‌గా స్వాతికలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన నగర కార్యదర్శి భాను మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పనిచేస్తానని, తనకి నగర కార్యదర్శిగా బాధ్యత అప్పగించిన రామాయంపేట శాఖ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నితిన్, నవీన్, రమేష్, జాను పాల్గొన్నారు.

## డప్పులు అందజేసిన పిఎసిఎస్ చైర్మన్

**శివ్వంపేట, అక్టోబరు 1(ప్రభాతవార్త) :** మండలంలోని దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన మాదిగలకు పిఎసిఎస్ చైర్మన్ వెంట్రాంరెడ్డి సొంత నిధులతో 30 డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తోచిన విధంగా సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్, రాములు, మధు, రాజు, శివశంకర్, సాయిరాం, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 1, ప్రభాతవార్త :** పట్టణంలోని మంజీరా విద్యాలయంలో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. చిన్నారి విద్యార్థినీలు అందరూ చూడ ముచ్చటగా పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాల ఆవరణలో పెట్టి బతుకమ్మ ఆటలు ఆడడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ఉపాధ్యాయులు మీనా, మౌనిక, భావన తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మలు ఆడుతున్న మంజీరా విద్యాలయం విద్యార్థులు

## రాజకీయ లబ్ధి కోసమే పరామర్శ యాత్రలు

### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

**మర్కుక్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శ పేరుతో గజ్వేల్ నియోజకవర్గంలో రాజకీయ యాత్రలు చేస్తున్నాడని, మీ రాజకీయ ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారని మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మైనంపల్లి ఏ పార్టీలో ఉంటే వారి మెప్పు కోసం ఏదైనా మాట్లాడుతారన్న విషయం ప్రజలందరికీ తెలుసని, ఈ రోజు మీతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయించిన నాయకులు అందరు మల్లన్నసాగర్ భూసేకరణ సమయంలో బిఆర్ఎస్‌లో ఉన్నవారే అన్నారు. మైనంపల్లి హన్మంతరావు చిల్లర రాజకీయాలు మానుకోవాలని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ఎవరూ భయపడరని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కృష్ణయాదవ్, మేకల కనకయ్య, భాస్కర్, యావగారి సంతోష్‌రెడ్డి, సంతోష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలి

### జూనియర్ సివిల్ జడ్జి అనిత

**నర్సాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. మంగళవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లోని విజన్ ఓల్డేజ్‌హోంలో నిర్వాహకురాలు అభర్ణరెడ్డి వృద్ధులను శాలూవాలతో పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్‌జడ్జి న్యాయమూర్తి కె.అనిత హాజరయ్యి వృద్ధులను శాలూవాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ స్టేట్ డైరక్టరేట్ నుండి హాజరైన ఏడి రమేశ్, డిడబ్ల్యూవో బ్రహ్మాజీలు వృద్ధులను సత్కరించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, పంబళ్ల రాంచందర్, దావూద్, మెడికల్ ఆఫీసర్, ప్యారా లీగల్ వాలంటీర్స్‌లు విజన్ ఓల్డేజ్ హోంలోని వృద్ధులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఓల్డేజ్ హోం సిబ్బంది సుధాకర్‌రెడ్డి, డాక్టర్ రాకేశ్‌రెడ్డి, వినేశ్, రాజు, సురేందర్, సుజాత, శిరీషా. ఇందిరా, సబిత,శశికళ, వెన్నెల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధి చందాపూర్, గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ సంబురాలను నిర్వహించారు.

**బ్రాహ్మణపల్లి జడ్పీహెచ్‌లో...**

**నర్సాపూర్ రూరల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని విద్యార్థులందూ రంగు రంగుల పూలతో బతుకమ్మని పేర్చి, పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలతో మరియు కోలాటం ఆడి అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం మాట్లాడుతూ పాఠశాలలో ఆవరణలో బతుకమ్మ తయారి పోటీలలో పాల్గొన్న వారికి అభినందనలు తెలుపుతూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భవాని, మంజుల, అఫ్రిన్, ఫాతిమా, మల్లయ్య, శ్రీనివాస్‌రావు, శేఖర్, శివశంకర్, శ్రీనివాస్, ఉపేందర్, హైదర్ హుస్సేన్, షరీఫ్, రాధాగోపాల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, పాఠశాల డైరెక్టర్

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీవాణి స్కూల్‌లో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, న్యాయవాది యాసల వెంకటలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో నృత్యాలు చేస్తూ ఆటపాటలు పాడారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలవైన బతుకమ్మ పండుగపైన అవగాహన కల్పించడానికి బతుకమ్మ సంబరాలు ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందన్నారు. 9రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలతో బతుకమ్మ మహిళలు బతుకమ్మ పండగను జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**మెరిడియన్‌లో...**

జిల్లా కేంద్రంలోని మెరిడియన్ పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా విద్యార్థులు రంగు,రంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి అడిపాటి కోమటిచెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం చెడుపై మంచి విజయం సాధిస్తుందనడానికి గుర్తుగా రావణాసుర దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులు పేర్చిన బతుకమ్మలు అడిపాడిన పాటలు చూపరులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య,డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల పరిధిలోని చెప్యాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, కిష్టారెడ్డి, లోకేష్,చంద్రశేఖర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన

**జగదేవ్‌పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ రైతు వేదికలో మంగళవారం యాసంగి సీజన్‌లో వేరుశనగ సాగుపై తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రామిరెడ్డి రైతులకు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రైతులు అడిగిన వివిధ పంటలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా వ్యవసాయాధికారిణి రాధిక, మండల వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనిక దశలో ఉందని, ఈ సమయంలో తెల్ల కంకులు రాకుండా ముందస్తుగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లేదా ప్రోపినోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరాంట్రా నిలిప్రోల్ 20 ఎస్‌పి 0.4 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వరి పంటలో ఆకు ముడత నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శరణ్య, మమత, భానుప్రకాష్, ఖలీల్, కృష్ణమూర్తి, కిరణ్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం

**గజ్వేల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సేవా పక్వాడా పేరుతో 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం ఎన్ఎంఓ మరియు సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించగా 64 మంది రోగులను పరీక్షించి ఉచితంగా ఔషధాలు అందించారు. సుమారు 20 మందికి పైగా మధుమేహం నిర్ధారణ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ నరేష్‌బాబు, డాక్టర్ పద్మజ్యోతి, మంజుల, సాయినాథ్‌రెడ్డి, పూర్ణచందర్, మహిపాల్, శివకుమార్, రామకృష్ణ, స్రవంతి, సత్యనారాయణ, స్వరాజ్యం, మెరుగు శ్రీనివాస్, సుజాత, గీత, నాగేందర్, యుగేందర్‌తో పాటు బిజెపి నాయకులు ధరం గురువారెడ్డి, ఎల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, కుడిక్యాల రాములు, దేవుపల్లి మనోహర్‌యాదవ్, పంజాల అశోక్‌గౌడ్, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, నత్తి శివకుమార్, ఐల మహేందర్, మంద వెంకట్, నాయిని సందీప్, చెప్యాల వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్‌చౌహాన్

## భోగ్ బండార్ జెండావిష్కరణను విజయవంతం చేయాలి

### బంజారా సేవాలాల్ సంగ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌చౌహాన్

**నారాయణఖేడ్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఈనెల మూడవ తేదీన జరిగే భోగ్ బండార్ అన్నదానం, జెండావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంజారా సేవాలాల్ సంగ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌చౌహాన్ అన్నారు. మంగళవారం సంత్ తపస్వీ శ్రీరామారావు మహారాజ్ ట్రస్ట్, వెంకటాపూర్ చౌరస్తావద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు భోగ్ బండార్ జెండావిష్కరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి భవానీ మాత దీక్షదారులు బంజారానాయక్ కారోబారీ పూజారి తదితరులు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంగ్రామ్ మహారాజ్, ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌షెట్కార్, శ్రీవెంకట్ నివాస్ గోసేవ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్, లక్ష్మన్‌చౌహాన్, మోహన్ నాయక్, సుభాష్‌జాదవ్, ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడిగా కృష్ణయాదవ్


ప్రవీణ్‌కుమార్ నుంచి నియమక పత్రం అందుకుంటున్న కృష్ణయాదవ్

**నారాయణఖేడ్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టంపరంగా సమాచారాన్ని కోరే సామాజిక కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెడితే సహించేదిలేదని సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలో సమాచార హక్కు చట్టం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారాన్ని కోరే సామాజిక కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు రాష్ట్ర కమిటీ అన్నివిధాలుగా అండగాఉంటుందని ఎవరు భయపడేది లేదన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం నారాయణఖేడ్ మండల అధ్యక్షుడిగా కృష్ణయాదవ్‌కు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

**కంది, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం అదుపులో ఉంటుందని హైదరాబాద్ సెంట్‌ఫ్రాన్సిస్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రూపాలి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కంది తండాలో తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సాగిన అవగాహన కార్యక్రమంలో తండా వాసులకు చెత్తబుట్టలను అందచేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల ముందుకు వచ్చే వాహనాలకు అందించాలని రూపాలి సూచించారు. 10సంవత్సరాలలోపు ఆడపిల్లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోస్ట్‌ఆఫీస్‌లో సుకన్య సమృద్ధి పథకం ఆడపిల్లలకు ఎంత ఉపయోగడుతుందన్నారు. తండా వాసులకు పోస్టాఫీసులో ఖాతాలు తెరిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

## న్యాల్‌కల్ జడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మ సంబరాలు


జడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటునన విద్యార్థినులు

**న్యాల్‌కల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులు ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చుకుని సాంప్రదాయ దుస్తువులు ధరించి పాఠశాలలో ఆటలుఆడుతూ పాటలూాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

**శ్రీవిద్య పాఠశాలలో...**


శ్రీవిద్య పాఠశాలలో బతుకమ్మ సంబరాల దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చుకుని విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడిన కోలాటలు, పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినుల తయారు చేసుకున్న బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుంధర, ఇందిరా, అనురాధ, సునీత, ప్రియాంక, స్రవంతి, నిర్మల, సుజాత, వనజ, శ్వేత, రేణుక, విజయ, పల్లవి, మంజుల, వసంత, దుర్గేశ్వరి, శ్వేత, రవి కృష్ణ పాల్గొన్నారు.

**సిర్గాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో...**

**సిర్గాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినులు రంగు రంగు పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసుకుని పాఠశాల ఆవరనలో బతుకమ్మలను ఒక చోట చేర్చి విద్యార్థినులు సామూహికంగా పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సిర్గాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

# ఎమ్మెల్యే సునీతారెడ్డిని విమర్శించడం తగదు


మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్‌గుప్తా

**కౌల్చారం, అక్టోబరు 1 ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డిని విమర్శించడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్తా అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సునీతా రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ ముక్తకంఠంతో ఖండిస్తుందన్నారు. మంగళవారం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమ్మ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్‌గుప్తా నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేశారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచిందని, రైతుబంధు, వృద్ధాప్య వితంతు పింఛన్ రూ. 4016, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సునీతారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పోతంశెట్టిపల్లి చౌరస్తాలో కమాన్‌వద్ద పెద్ద గుంత ఏర్పడి నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాల బారి పడుతున్నారని వర్షం పడితే నీరు ఇళ్లల్లోకి చేరుతుందని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన వారు స్పందించ లేదని అన్నారే తప్ప కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ పార్టీ నాయకులను తమ నాయకురాలు విమర్శించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, నాయకులు ముత్యంగారి సంతోష్‌కుమార్, కాశీనాథ్, రాజా గౌడ్, యాదగిరి, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, గౌరీశంకర్, సిద్ధి రాములు, సోమ నర్సింలు పాల్గొన్నారు.

## డిఎస్‌సిలో నవీన్‌కు జిల్లాలో రెండవ ర్యాంకు

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాదల్‌గాంకు చెందిన సిహెచ్ నవీన్ డీఎస్సీలో జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో రెండవ స్థానం దక్కించుకున్న నవీన్‌ను గ్రామస్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిల్వర యువతికి జిల్లాలో 3వ ర్యాంకు

**అల్లాదుర్గం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని చిల్వర గ్రామానికి చెందిన శ్రావణి డీఎస్సీలో జిల్లా మూడవ ర్యాంకును సాధించింది. ఎస్‌జిటి విభాగంలో మొదటి మారు పరీక్షలకు హాజరై తొలి మారే జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు శ్రావణిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డిఎస్‌సి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన రేణుక

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** డిఎస్సీ–2024 ఫలితాల్లో గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామానికి చెందిన రేణుక జిల్లా స్థాయి ఎస్‌జిటి విభాగం ర్యాంక్‌లో ఉత్తీర్ణత పొంది ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పంగ మోహన్‌బాబు ఈ ప్రతిభ రేపటి తరం పిల్లలను విద్యావంతులను, ఉద్యోగస్థులను తయారు చేసే దిశగా ముందుకు సాగాలని తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొమురవెల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** సిఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన పోతుగంటి బిక్షపతికి మంజూరైన రూ.25 వేలు, పోసాన్‌పల్లికి చెందిన కొమ్ము ఐలయ్యకు రూ.51 వేల చెక్కులను అందించారు. బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేయడానికి కృషిచేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎక్కలదేవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన సోలిపేట సతీష్‌రెడ్డి

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), అక్టోబర్ 1, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఎనాగుర్తి గ్రామ మాజీ ఎంపిటిసి కమలం లక్ష్మి నారాయణ పెద్ద కుమారుడు కమలం యాదగిరి కరెంట్ షాక్ తో చనిపోయిన విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభుతి తెలిపారు. వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి, పిఎసిఎస్ చైర్మన్ శెర్ల కైలాస్, బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉల్లెంగుల నరేష్, ముక్క వెంకటపతి, ర్యాకం శంకర్, సందా సిద్దిరాములు, జిడిపల్లి శ్రీనివాస్, కొప్పుల కనుకయ్య, పోసిగారి ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**శివ్వంపేట, అక్టోబరు 1(ప్రభాతవార్త) :** మండలంలోని శభాష్‌పల్లి గ్రామనికి చెందిన జోడు సాయినాథ్, పడిగే బాబు మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజి జెడ్పిటీసి పబ్బ మహేష్‌గుప్త బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామనికి చెందిన జోడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్నందున మాజి జెడ్పిటీసి పబ్బ మహేష్ గుప్త పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రామంలో మాజి సర్పంచ్ పార్వతి సత్యం,గ్రామ కమిటి అధ్యక్షులు భిక్షపతి, నాయకులు విజేయ్, మధు, శ్రీనివాస్, బాలేష్, మహేష్, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జక్కపల్లి ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**నర్సాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జక్కపల్లి ఆదర్శ పాఠశాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులతోపాటు ప్రిన్సిపాల్ ఫర్జానా,పిడి అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. అందంగా బతుకమ్మలను పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను తీసుకొని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.


బతుకమ్మసంబరాల్లో బతుకమ్మ ఆటలు ఆడుతున్న విద్యార్థినులు తదితరులు


భూనిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్డీవో బన్సిలాల్

## అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తా : ఆర్డీవో

**వర్గల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** అర్హులైన భూనిర్వాసితులు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని గజ్వేల్ ఆర్డీవో బన్సిలాల్ పేర్కొన్నారు. వర్గల్ లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భూనిర్వాసితులు సమ్మె చేస్తుండగా ఆర్డీవో బన్సిలాల్ మంగళవారం గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డితో కలిసి భూనిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో బన్సిలాల్ మాట్లాడుతూ వారం రోజుల్లో ఇంటి నిర్మాణ స్థలాల సర్వే పూర్తిచేసి పొజిషన్ చూపడంతో పాటు రిజిస్ట్రేషన్లు చేపడుతామని అన్నారు. అర్హుల కోసం సమగ్ర సర్వే జరిపి అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపడుతామని తెలిపారు. భూనిర్వాసితులు తెలిపిన సమస్యలు అన్నింటినీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలరాజు, సిఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, టిజిఐఐసి మేనేజర్ దుర్గాప్రసాద్, ఈఓ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలి

### -ఎవో శ్వేతకుమారి

**కౌల్చారం, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రైతులు వరి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి సూచించారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా వరిలో పురుగులు, తెగుళ్ల వ్యాప్తి అధికమైందని, రైతులు ఇష్టానుసారంగా మందులు పిచికారీ చేయకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపడితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఆకు ఎండు తెగులుకు సంబంధించి సన్న గింజ వరి రకాల్లో ఆకు ఎండు తెగులు కనిపిస్తోందని, ఆకుల చివర పసుపు రంగు మచ్చలు అంచుల నుండి కిందికి వ్యాపిస్తాయి. పసుపు రంగు చారలు, ఆకు ఒక వైపు లేదా రెండు వైపులా కనిపిస్తాయని, ఈ తెగులు తీవ్రంగా ఉన్నప్పుడు ఆకులు ఎండి గడ్డిలా కనిపిస్తాయన్నారు. అధిక గాలి వేగం, చిరు జల్లులు, 22-26 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా వారి నాట్లు ఒత్తుగా వేసిన పొలాల్లో తెగుళ్ల వ్యాప్తి అధికారంగా ఉంటుందన్నారు. నివారణ చర్యలు.. ఈ తెగులును పూర్తిగా నివారించే మందులు లేవని, అయితే తొలి దశలో కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రా. ఎకరానికి, లేదా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రాక్లోరైడ్ 9:1ను 40 గ్రా. ఎకరానికి పిచికారి చేయాలన్నారు. దోమ పోటు.. దోమ ఉధృతి ఉంటే పంట దిగుబడులు తగ్గిపోతాయని, కంకిలో గింజలు తాలుగా మారడం, గింజ నాణ్యత కోల్పోవడంతో పాటు గింజల్లో నూక శాతం ఎక్కువవుతుంది. నత్రజని ఎరువులు అధికంగా వాడటం, అవసరంగా రసాయనిక మందులు పిచికారీ చేయడం, బెట్ట వాతావరణం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా దోమ ఉధృతమవుతుందని, వరి దుబ్బుల మొదళ్ల దగ్గర ఆకుల నుండి గడ్డిలాగా కనిపిస్తాయని, సాధారణంగా ఈ దోమ ఉధృతి వానాకాలంలో అక్టోబరు, నవంబర్‌లో ఎక్కువగా కినిపిస్తుందని, దోమ వ్యాప్తి అధికంగా ఉంటే పైరు సుడులు సుడులుగా ఎండిపోతుందన్నారు. నివారణ చర్యలు.. తొలి దశలో దోమ నివారణకు ఎసిఫేట్ 76 ఎస్‌పి 300 గ్రా. ఎకరానికి, లేదా బ్యూప్రోఫెజిన్ 320 మి.లీ ఎకరాకు, లేదా పైమెట్రాజైన్ 50 డబ్ల్యూజీ 100 గ్రా. ఎకరానికి పిచికారి చేయాలని ఆమె సూచించారు.

## కోమటికుంటలో చెత్తాచెదారం తొలగింపు

**నర్సాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని తూప్రాన్ రోడ్డు పక్కనగల కోమటికుంటలో చెత్తాచెదారాలతో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురికికూపంగా మారిన దృశ్యాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్‌గౌడ్ సత్వరమే వాటిని తొలిగించాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలివ్వడంతో మున్సిపల్ సిబ్బంది మంగళవారం యుద్ధ ప్రాతిపదికన కోమటి కుంటలోని చెత్తాచెదారాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను. కుంట చుట్టు ఉన్న పరిసరాల్లో ఉన్న చెత్తను, వ్యర్థాలను పూర్తిగా జేసిబీలతో, ట్రాక్టర్లతో, డోజర్‌లతో పూర్తిగా తొలిగించి పరిశుభ్రం చేశారు.ఈ కోమటి కుంట మొత్తం పరిశుభ్రంగా మారడంతో ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ చొరవతో ఈ కోమటికుంట మొత్తం పరిశుభ్రమయ్యిందని కాలనీ వాసులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్‌అశోక్‌గౌడ్ మాట్లాడుతూ కోమటికుంట చుట్టు పక్కల ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా మున్సిఫల్ అధ్వర్యంలో నడుస్తున్న స్వచ్ఛ వాహనంలోనే చెత్తను వేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ నర్సాపూర్‌గా మన పట్టణాన్ని మార్చేందుకు కాలనీల వాసులు, పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.అంతేగాక పట్టణ పరిధిలోని దంపు యార్డు డిఆర్‌సి షెడ్ వద్ద పేరుకు పోయిన చెత్తను దోజర్ ద్వార తొలిగించడం జరిగింది, ఈకార్యక్రమంలో శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్ల మురళీమోహన్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడిలో చేరిన డ్రాపవుట్ విద్యార్థిని

**సిర్గాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బడి మానేసి ఇంట్లో ఖాళీగా ఉంటున్న 7వ తరగతి విద్యార్థిని సకినాల నందినిని మంగళవారం మండల విద్యాధికారి ప్రత్యేక చొరవ తీసుకుని బడిలో చేర్పించారు. విద్యార్థినీ తల్లి దండ్రులతో ఎంఈఓ నాగారం శ్రీనివాస్ కలుసుకుని విద్యతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి విద్యార్థిని బడికి పంపేలా ఒప్పించడంలో సఫలీకృతులు అయ్యారు. పాఠశాలలో 7వ తరగతిలో సుకినాల నందిని అడ్మిషన్ అందుకుని తోటి విద్యార్థులతో కలిసి చదువుకోవడం ఆరంభించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అడ్మిషన్ పొందిన విద్యార్థినికి ఏకరూప దుస్తువులు, నోటుపుస్తకాలు అందించారు. కార్యక్రమంలో సిఆర్‌పి యం శివకుమార్, ఓం నాథ్‌స్వామి తదితరులు ఉన్నారు.

## సన్మానం అందుకున్న పూర్వ విద్యార్థి

**సిర్గాపూర్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** డిఎస్‌సి ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా సోషల్ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మండల పరిధిలోని బొక్కస్‌గావ్‌కు చెందిన యోగేశ్వర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించి శాలువాతో సత్కరించారు. 7వ తరగతి వరకు తమ పాఠశాలలోనే విద్యను అందుకున్న యోగేశ్వర్ జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## పంట పొలాలను పరిశీలించిన ఖేడ్ ఎడిఎ

**కల్హేర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులకు నారాయణఖేడ్ ఏడీఏ నూతన్‌కుమార్ సూచించారు. మంగళవారం కల్హేర్ మండల పరిధిలోని బాచేపల్లి తదితర గ్రామాల్లో వేసిన వరి, పత్తి పంటలను పరిశీలించి వర్షం వల్ల పంటలకు చీడపీడలు సోకడంతో రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వరిలో కంకినల్లి ఉధృతిని గుర్తించడం జరిగిందన్నారు. దీనికి స్పైరోమిసిన్ 2 ఎంఎల్ లీటర్ల నీటిని కలిపి పంటలపై పిచికారి చేయాలని రైతులకు సూచించారు. రైతులు ఏవైనా సందేహాలు ఉంటే ఆయా గ్రామాల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని సూచించారు. ఈయన వెంట ఏఈఓ భాస్కర్, వంశీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నారాయణఖేడ్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కంగ్టికి చెందిన మదన్‌గోపాల్‌కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కును పి.చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలే రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పుల్కల్ టిఎస్ పిఆర్‌టియు కార్యవర్గం

**పుల్కల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం పుల్కల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బోగ లక్ష్మీనారాయణ (ఎంపియూపిఎస్ బస్వాపూర్), కార్యదర్శులుగా ప్రహ్లాద్(జడ్పీహెచ్ఎస్ సింగూరు), అసోసియేట్ అధ్యక్షులుగా సాయిలు, కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి, మమిళా ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా కార్యదర్శిగా శ్వేతలను ఎన్నుకున్నారు.

**చౌటకూరులో...**

టీఎస్‌పీఆర్టీయూ చౌటకూరు మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సి.మోహన్‌రెడ్డి(చౌటకూరు జడ్పీహెచ్ఎస్), కార్యదర్శిగా శాతం రాములు(శివంపేట జడ్పీహెచ్ఎస్), అసోసియేట్ అధ్యక్షుడిగా దుర్గయ్య, కార్యదర్శిగా ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జ్యోతి, మహిళా కార్యదర్శిగా రమాదేవిలను ఎన్నుకున్నారు.

## ముత్యాల చందుకు ఘన నివాళి

**జహీరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల లావణ్య భర్త ముత్యాల చందు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. ముత్యాల చందు మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే, చైర్మన్‌లు ముత్యాల లావణ్య నివాసానికి చేరకుని మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ముత్యాల చందుకు అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అంత్యక్రియల్లో టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, డ్రక్ సభ్యులు షేక్ ఫరీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, సొసైటీ చైర్మన్ మచ్చేందర్,, నాయకులు మోహిద్దీన్, నామ రవికిరణ్, బండి మోహన్, హీరు రాథోడ్, శివప్ప, చిన్నరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తులసిదాస్ గుప్తా, కలీం, బరూర్ దత్తాత్రి, పాండు, వెంకటేశం, మహమ్మద్ అలీ, అలీం, నరేష్‌రెడ్డి, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

**నాగల్‌గిద్ద, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మావినెల్లిలోని రైతు వేదికలో మంగళవారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులు ఏఈఓ సంతోష్ రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించుకుని ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఓ మౌనికరెడ్డి, రైతులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో వ్యవసాయ విస్తరణ అధికారుల నిరసన

**కౌల్చారం, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర జేఏసీ (వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం) పిలుపు మేరకు కౌల్చారం మండల కేంద్రంలోని రైతు వేదికల్లో మంగళవారం జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఈవోలు నల్ల బ్యాడ్జీలతో హాజరై తమ నిరసన తెలియజేశారు. రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి డిజిటల్ క్రాప్ సర్వేలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా మెదక్ వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వినిత భవాని, రోజా, అనిత, దివ్యశ్రీ, రాజశేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వ్యవసాయ విస్తరణ అధికారులు

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

**జోగిపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని అన్నాసాగర్ వద్ద మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఎర్రంకి రాములు కొడుకు ఎర్రంకి నర్సింలు (28) సమీపంలోని కట్టెల మిషన్‌లో కార్మికుడుగా పనిచేస్తున్నారు. కాగా అక్కడ క్లీన్‌చేస్తున్న సందర్భంగా గడ్డపారను మరో ఇనుపవస్తువు పెద్దలైనుకు తగలటంతో నర్సింలు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏఇ శ్రీనివాస్ ఆయనకు నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు. కాగా నర్సింలు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వర్గల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామ సమీపంలో మంగళవారం జరిగింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం.. ములుగు మండలం బహిలంపూర్ గ్రామానికి చెందిన పూసల కృష్ణ(50) మంగళవారం ఉదయం టివిఎస్ ఎక్సల్ వాహనంపై అప్పడాలు, మసాలలు అమ్మడానికి వెళ్తుండగా గిర్మాపూర్–సీతారాంపల్లి టర్నింగ్ రోడ్డు వద్ద ఎదురుగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వచ్చిన మహీంద్రా బొలెరో వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలకు గురైన కృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య పూసల పుష్పమ్మ ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆయిల్ ఫాం సాగుతో రైతులకు అధిక లాభాలు

### -ఉత్తమ రైతు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

**న్యాల్‌కల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఆయిల్ ఫాం సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని ఉత్తమ రైతు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మామిడ్గిలోని రైతువేదికలో ఆయిల్ ఫాం సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలో 800 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫాం పంటను సాగు చేసుకుంటున్నారని, మరో 500 ఎకరాల్లో సాగుకు రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవాసయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు.

కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరి శ్రమ అధికారి సోమేశ్వర్‌రావు, బసంత్‌పూర్ వ్యవ సాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్, వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయాధికారి అభినాష్‌వర్మ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, శైలజ, హెచ్ఓ పండరి, ఏఈఓ రమేష్ పాటిల్, గోద్రెజ్ జిల్లా మేనేజర్ కొండల్‌రావు, సిబ్బంది గణేష్, రాజేశ్వర్, కేతన్ ఏసుబాబు, రైతులు పాల్గొన్నారు.